వాయిస్ టుడే

హైదరాబాద్

బుధవారం, 9 జులై 2025

# మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన గాంధీ చౌక్ మూన్నాళ్ళ ముచ్చటగా మిగిలిపోనుందా?

**సానిటరీ అధికారుల నిర్లక్ష్యం? వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు**

**ఇంజనీరింగ్ అధికారులు వాటర్ ఫౌండేషన్కు అవుట్ ఫుట్ లేకుండా నిర్మాణం చేశారు**

**ఇంజనీరింగ్ అధికారి నిర్లక్ష్యంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు**

వాయిస్ టుడే ప్రతినిధి జూలై 8 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పేరును చెడగొట్టే విధంగా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజల్లో గుసగుసలు వినబడుతున్నాయి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్కిల్ ల నిర్మాణంలో భాగంగా గాంధీ చౌక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ గాంధీచౌక్ నిర్మాణం చేసేటప్పుడు వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేశారు కానీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వలన ఆ ఫౌంటైన్ కు వాటర్ బయటికి వెళ్లేందుకు అవుట్ ఫుట్ ఇవ్వడం మర్చిపోయారు అయితే అందులో వాటర్ బయటికి వెళ్లే మార్గం లేక అందులోనే ఉండడం ఆ నీరు మురికి నీరుగా పాకురు పట్టి పచ్చగా నీళ్లు తయారయ్యాయి దాని ద్వారా ఈగలు దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి మరి సానిటరీ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు. మరి గాంధీ చౌక్ నిర్వహణ బాధ్యత ఎవరిది? ఇప్పటికి పలుమార్లు పత్రికల్లో



పలు చానల్లో వార్తల ప్రచురించినా కూడా తూతూ మంత్రంగా అధికారులు వ్యవహరిస్తున్నారు దానికి ప్రత్యామ్నాయ మార్గం చూపించడం లేదు మరియు దాన్ని క్లీన్ చేసి ఫౌంటెన్ను సక్రమంగా నిర్వహించడం లేదు మంత్రి కూడా చాలాసార్లు గాంధీ చౌక్ ను సక్రమంగా నిర్వహణ చేయాలని సూచించడం జరిగింది కానీ అధికారులు మాత్రం మాకు అవేం పట్టవు అని నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు మరి అసలు పురపాలక సంఘంలో ఏం జరుగుతుంది? ఎవరిది బాధ్యత అధికారులు సమయపాలన కూడా పాటించడం లేదు కానీ వీరిని కంట్రోల్ చేసే అధికారి పురపాలక సంఘంలో కరువయ్యారని హుస్నాబాద్ లో గుసగుసలు వినబడుతున్నాయి దాదాపు వాటర్ ఫౌంటెన్ ను రెండు మూడు రోజులకు ఒకసారి క్లీన్ చేసి ఫౌంటెన్ను రోజు



వాటర్ పోసి విధంగా ఏర్పాటు చేయాలి కానీ అధికారులు అవేం చేయడం లేదు పలు వార్డులలో మురికి కాలువలు కూడా తీయడం లేదని అనేకమంది ఫిర్యాదులు ఇచ్చినా కూడా కానీ పట్టించుకోవడం లేదు మరి సానిటరీ వ్యవస్థ ఇంత దిగజారుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు ఇకనైనా రాజకీయ నాయకులు మంత్రి చొరవ తీసుకొని గాంధీ చౌక్ నిర్వహణ సక్రమంగా చేపట్టి గాంధీ చౌక్ ను ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజలు చూసి సాయంత్రం అహ్లాదంగా ఉత్సాహంగా వీక్షించే విధంగా దానిని తయారు చేయాలని అధికారులను వారి పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు





## పరిసరాల పరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

జమ్మికుంట జూలై 8 (వాయిస్ టుడే): నీరు నిల్వ ఉన్న చోట దోమ తన అండాలను విడుదల చేసి దోమల పెరుగుదల చేస్తుందని, దానిని నివారించడానికి మున్సిపాలిటీ పరిధిలోని హరితనగర్ లో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయిల్ బాల్స్ నీటిలో విడుదల చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ ఆయిల్ బాల్స్ దోమ గుడ్లను ఎదగకుండా పూర్తిగా నిర్మూలిస్తుందన్నారు. జూన్ 2 నుండి ప్రారంభమైన 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి రోజు ఒక కార్యక్రమం చొప్పున మున్సిపాలిటీ మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్లలో చెత్త చెదారాలతో ఉన్నందున వారికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, వారి ప్లాట్లను పరిశు భ్రంగా ఉంచుకోవాలని పలుమార్లు తెలిపామన్నారు. అయిన పట్టించుకోని వారి ప్లాట్లను మున్సిపల్ పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో మున్సిపల్ ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు తిరుగుతూ ఎక్కడైతే రోడ్లు, డ్రైన్ అవసరం ఉన్నాయో వాటి వివరాలు సేకరించారని, వాటిని డీఎంఏ దృష్టికి తీసుకెళ్లడం జరిగినట్లు ఆయన తెలిపారు. బహుశా ఇంకో 15-20 రోజులలో నిధులు మంజూరు కావొచ్చని, నిధులు మంజూరు కాగానే వార్డులలో అవసరమయ్యే పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ప్రజా ప్రతినిధులు సాయిని రవి, శ్రీపతి నరేష్, పిట్టల రమేష్, మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.



## ప్రజల హృదయాల్లో నిత్యం నిలిచే నేత ",వైఎస్సార్ '

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జన హృదయ నేత ప్రజా బంధు సర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కేసు కట్ చేసి ఒకరికి ఒక్కరు తినిపించుకున్నారు ఇట్టి సందర్భం,జిల్లా నాయకులు గోపి రాజారెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి గా గతంలో వై ఎస్ ఆర్ చేపట్టిన సేవలు చాలా గొప్పవని వృద్దులకు దివ్యాంగులకు పెన్షన్ తోపాటు రైతుల జీవితల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ఉచిత విద్యుత్ ,నీటి ప్రాజెక్ట్ లు,రాష్టాన్ని అబివృద్ది పథం వైపు నడిపారని అయన మరణ అనంతరం అదే లక్ష్యంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ,ఉచిత కరెంట్ సబ్సిడీ సిలెండర్ లాంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు ,అనంతరం పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతూ మహిళకు పావలా వడ్డీ రుణాలతో అభివృద్ధి పథంలో నిలిపి పేదలకు అండగా ఆరోగ్య శ్రీ పథకం తోపాటు పాటు 108,104 పథకాలను ప్రవేశ పెట్టి పేదలకు వైద్యం అందించిన మహానేత ఆదర్శంతోనే ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు ,పేదలకు ఉచిత విద్యుత్ ,ఆరోగ్య శ్రీ ,లతోపాటు రైతు భరోసా ,రేషన్ కార్డు లు మంజూరు ఇందిరమ్మ ఇండ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమమంలో కొయ్యడి మహిపాల్ రెడ్డి ,తంగెళ్ల రమేష్ తలారి రాజేష్ , గుజ్జులా మోహన్ రెడ్డి ,దాసరి గంగాధర్ ఎండి షాకీర్ ,మహమ్మద్ ముస్తాక్ అహ్మద్ ,తాటిముల రవి, సుంకరి భూమయ్య భుమాగౌడ్ , పొన్నం శ్రీకాంత్ కిరణ్ రెడ్డి ,శామీర్ ,కిరణ్ ,రాంకీ ,శివకుమార్ ,సాగర్ ,రాకేష్ నాయక్ ,మురళి ,నందునాయక్ ,గోపాల్ ,అశోక్ ,కటుకం సాయికుమార్ ,రమేష్ ,శివ ,రవి , రాజీవ్ ,కె నరేష్ , బి నవీన్ తదితరులు పాల్గొన్నారు



## చదువుతోనే మంచి గుర్తింపు వస్తుంది


### - లయన్ కొత్తపల్లి రంజిత్ కుమార్

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం ఇటిక్యాల్ మోడల్ స్కూల్ మరియు కాలేజీలో డిస్టిక్ 320 జి లయన్స్ క్లబ్ ఏర్పాటు అయి పది సంవత్సరాలు అయినా సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహారాజు కోదండ రాములు పిలుపు మేరకు సోమవారం రోజున దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్ కుమార్ న్యాయవాది ఆధ్వర్యంలో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినులకు ఘనంగా సన్మానించి మెమొంటో సత్కరించడం జరిగింది . మరియు ఇటిక్యాల్ ప్రైమరీ స్కూల్లో సుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, ఆదిరెడ్డి మండలోజు శ్రీనివాస్ కనపర్తి శ్రీనివాస్ మరియు విద్యాబోధన సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి నివారణ కు మందులు పంపిణీ

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : (జడ్చర్ల జులై 8)నవాబు పేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధి నిర్ధారణ కోసం సి వై టి బి టెస్ట్ రోగులకు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ పరీక్ష ద్వారా ఇంతక ముందు టిబి నిర్ధారణ అయి ట్రీట్మెంట్ తీసుకున్న వారి యొక్క కుటుంబ సభ్యులకు ఈ టెస్ట్ చేయడం ద్వారా వ్యాధి సోకే ప్రమాదం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి, చికిత్స ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ టెస్ట్ ను 20 మంది కాంటాక్ట్ పర్సన్స్ అందజేశారు .అదేవిధంగా టిబి రోగులకు న్యూట్రిషన్ కిట్లను కూడా అందించడం జరిగింది. టీబీ రోగులు ధూమ పానము మద్య పానము దూరంగా ఉండాలని సరియైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు.2026 వర కల్లా, టీబీ, వ్యాధుల నుండి విముక్తిని పొందాలని మెరుగైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవడంలో అందరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ ఇందిరా భవన్లో వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు



హుజూర్ నగర్ జూలై 08 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమ పథంలోకి తీసుకెళ్లిన మహానేత, అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన నాయకుడు, రైతు బంధువు, జనహృదయనేత డా,వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అప్పుడు ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాయని.... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో ప్రజాపాలన సాగిస్తుందనని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి , పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని.. ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా ప్రభుత్వం నడవాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విద్య, వైద్యం, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, 108, ఇలాంటి గొప్ప అద్భుత పథకాలు పెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిలో స్థానం సంపాదించుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, టౌన్ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్, కోలపూడి యోహాన్, లచ్చుమల్ల నాగేశ్వరరావు, అజిత్ పాషా, ఎండి మన్సూర్ అలీ ముషం సత్యనారాయణ, సమ్మెట సుబ్బరాజు, మేళ్లచెరువు ముక్కంటి, పాశం రామరాజు, గంజి శివ, గొట్టెముక్కల రాములు, తేజావత్ రాజా నాయక్, ఐల వెంకన్న గౌడ్, తేజావత్ సైదుల్ నాయక్, తేజావత్ రవి నాయక్, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, జక్కుల వీరయ్య, దేవరం అనిత రెడ్డి, కంకణాల పుల్లయ్య, కొత్తూరు క్రాంతి, షేక్ అనీఫ్, పోతుల జ్ఞానయ్య, కస్తాల దిల్, కష్టాల సైదులు, రడపుంగు రాము, కష్టాల రవీందర్, పాశం కోటమ్మ, బొడ్డు గోవిందరావు, రజాక్ బాబా, జక్కుల సుజాత, తోట ఎల్లయ్య, సోము శ్రీనివాసరెడ్డి, శీలం సైదులు, ఆటో రాము, పెయింటర్ రాము, చినగాని వినయ్, హనుమంతు, కీలుకాని వినయ్ పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 8: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం పడమటి నర్సాపురం లోని అశ్రమ గర్ల్స్ హైస్కూల్, పోస్టుమెట్రిక్ గిరిజన బాలికల వసతిగృహం వేపలగడ్డ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారంను అందిచడంతో పాటు నాణ్యమైన విద్య మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. హాస్టల్ పరిసరాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సౌచాలయాలు శుభ్రం గా ఉంచుకోవాలని హాస్టల్ ప్రిన్సిపాల్ వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి పరిశీలించారు.

## పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి

**43,099/- వేల రూపాయలు, 9 మొబైల్ ఫోన్లు,**

**09 మోటార్ సైకిళ్లు స్వాధీనం**

వాయిస్ టుడే ప్రతినిధి జులై 9 హుస్నాబాద్ ప్రతినిధి, సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవేంద్ర నగర్ గ్రామ వడ్లూరి లక్ష్మణ్ పశువుల కొట్టంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి పదిమందిని అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి 43,099/- వేల రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం హుస్నాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

**పేకాట ఆడిన వారి వివరాలు:** 1 దొంతరవేణి ఐలయ్య తండ్రి కొమరయ్య, 2 బొర్రా శ్రీనివాస్ తండ్రి రాజయ్య, 3 చెన్నూరి శ్రీనివాస్ తండ్రి మల్లేశం, 4 కుట్ల రాజయ్య తండ్రి మల్లయ్య, 5 బసవేణి సాగర్ తండ్రి బాలయ్య, 6 ఐపాక శ్రీనివాస్ తండ్రి రాజయ్య , 7 పత్రీ మహేందర్ తండ్రి సోమయ్య , 8 మహమ్మద్ షబ్బీర్ తండ్రి అఫ్జల్ మియా, 9 వంటడుపాల వెంకటస్వామి తండ్రి రాజయ్య, 10 తూర్పాటి అనిల్ తండ్రి వెంకటయ్య అందరి నివాసం హుస్నాబాద్ పట్టణం, 11 వడ్లురి లక్ష్మణ్ తండ్రి వెంకటనారాయణ నివాసం పొట్లపల్లి (పశువుల కొట్టం యజమాని) ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు.

# కొన్ని కార్మిక సంఘాలు జూలై9వ తేదీన తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి

**విధులకు హాజరు కండి - లక్ష్య సాధనలో సహకరించండి**

**డైరక్టర్ (పి & పి) కే.వెంకటేశ్వర్లు**

**డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు,**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 8 : కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై9వ తేదీన దేశ వ్యాప్తముగా తలపెట్టిన ఒకరోజు సార్వత్రిక సమ్మెకు సింగరేణి ఉద్యోగులు దూరంగా ఉండాలని, బొగ్గు ఉత్పత్తి రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ కుండా చర్యలను తీసుకోవాలని డైరక్టర్(పి%ఆ%పి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, మంగళవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లతో సమీక్షను నిర్వహించారు.

ఈ సంధర్భముగా డైరక్టర్(పి%ఆ%పి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జూలై 9వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు అని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు అని. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు అని తెలిపారు. ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు మనం ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.76 కోట్లు ఉంటుంది అని అలాగే కార్మికులు సుమారు రూ.13.07కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినది. లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరుగుతున్నది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (జులై 1 వ తేదీ) మనం 16.26 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం. ఈ ఆర్థిక సంవత్సర(2025-26) ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను జూలై 1వ తేదీ వరకు 22.4 % మాత్రమే ఉత్పత్తి సాధించాం అని తెలిపారు. కావున జూలై 9వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 2025-26 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సంధర్భముగా విజ్ఞప్తి చేశారు. అనంతరం అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ చర్యలను తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డైరక్టర్(పి%ఆ%పి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ తో పాటు జిఎం(పర్సనల్) ఐఆర్ %ఆ%పిఎం శ్రీమతి కవితా నాయుడు, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మినారాయణ, అన్నీ ఏరియాల జనరల్ మేనేజర్లు, డిజిఎం (ఐఆర్ వింగ్) లు కే.అజయ్ కుమార్, వైవిఎల్ వరప్రసాద్, బి.రాజగోపాల్, ఎస్ఓ టు జిఎం సెక్యూరిటీ జే. వేణు మాధవ్సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్ పాల్గొన్నారు.